RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -119 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం19 మే 2026

# గడువులోగా ప్రాజెక్టులు

## 36 ప్రాజెక్టుల పనులపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

సమీక్షలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

ఇరిగేషన్ క్యాలెండర్‌కు కొత్తగా 11 ప్రాజెక్టులను చేర్చిన ప్రభుత్వం

2027 ఏప్రిల్ నాటికి పోలవరం నిర్వాసితుల తరలింపు పూర్తి చేయాలని ఆదేశం

వెలిగొండ, హంద్రీ-నీవా పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం

ఖరీఫ్ సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీరివ్వాలని సూచన



**అమరావతి,, మే 18 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రకటించిన ఇరిగేషన్ క్యాలెండర్‌కు అదనంగా మరో 11 ప్రాజెక్టులను చేర్చి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఇరిగేషన్ క్యాలెండర్‌లోని మొత్తం ప్రాజెక్టుల సంఖ్య 36కు చేరింది. సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన **మిగతా 2లో..**

## ఏపీలో 16,000 ఇ-సైకిళ్లు..

ఉద్యమంగా మార్చాలన్న సీఎం చంద్రబాబు

ఏపీలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని ఉద్యమంగా మార్చే యోచన

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలకు 16,000 ఇ-సైకిళ్లు




2లో

# భారత్, నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా (నార్వే అండగా నిలిచింది: ప్రధాని మోడీ

ఇంజినీరింగ్ విభాగాల్లోనూ (ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు



**ఓస్లో: , మే 18 ఆంధ్ర ప్రగతి**

అత్యంత క్లిష్టసమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, భారతదేశానికి, నార్వే అండగా నిలిచి, తన నిజమైన స్నేహాన్ని చాటుకుందని ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు. సోమవారం నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన తరువాత, ప్రధాని మోడీ పలు కీలక అంశాలపై మాట్లాడారు. సైనిక ఘర్షణల ద్వారా మాత్రమే శాశ్వత శాంతిని సాధించలేమని ప్రధాని మోడీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని, ఉక్రెయిన్ వివాదాన్ని చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు."భారత్, నార్వే రెండూ కూడా నియమ, నిబంధనలతో కూడిన ప్రపంచ వ్యవస్థను, చర్చలను, దౌత్యాన్ని విశ్వసిస్తాయి. **మిగతా 2లో..**



# బుల్లెట్ వేగంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ

సిఎం చంద్రబాబుతో ప్రతినిధుల భేటీ

**అమరావతి,, మే 18 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ భారీ పెట్టుబడితో తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో **మిగతా 2లో..**

# కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం



ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి

**తిరువనంతపురం,, మే 18 ఆంధ్ర ప్రగతి**

కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో **మిగతా 2లో..**



# "విద్య"తోనే పేదరిక నిర్మూలన.

..పేద మైనారిటీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్య.

..ప్రతిభావంతులను గుర్తించేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష సక్సెస్.

..రాష్ట్రవ్యాప్తంగా 6605 మంది హాజరు.

..మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.

..నిర్వహణ అధికారులకు మంత్రి అభినందన.



2లో

# ఏపీలో 'ఎస్ఐఆర్'..

అలర్ట్ గా ఉండాలంటూ పార్టీ శ్రేణులకు సజ్జల ఆదేశం

జూన్ 15 నుంచి ఏపీలో ఎస్ఐఆర్ జరుగుతుందన్న సజ్జల

అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచన

సమర్థవంతంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని వెల్లడి



**అమరావతి,, మే 18ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నేపథ్యంలో వైసీపీ తన క్యాడర్‌ను ఈ కార్యక్రమం కోసం సిద్ధం చేస్తోంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ పరిశీలకులతో నిర్వహించిన కీలక సమావేశంలో వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఓటర్ల సవరణ ప్రక్రియ జూన్ 15న ప్రారంభమై సెప్టెంబర్ వరకు అత్యంత కీలకమైన దశల వారీగా సాగనుందని ఆయన వివరించారు. **మిగతా 2లో..**





# న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ అగ్రగామి

న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశ

యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరంలో లోకేశ్

**న్యూఢిల్లీ, మే 18 ఆంధ్ర ప్రగతి**

ఏపీని భవిష్యత్తు న్యూక్లియర్ ఆర్థికవ్యవస్థలో నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడం తమ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్ననేపథ్యంలో ఇది కీలకంగా మారగలదని పేర్కొన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ ఇనిస్టిట్యూట్, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం సంయుక్తంగా **మిగతా 2లో..**

# ఖరీఫ్ సాగుకు సిద్ధంగా ఉండండి

జూన్ 1నుంచి కాలువల్లోకి నీరు విడుదల

రైతులకు మంత్రులు అచ్చన్న, రామానాయుడు భరోసా



**అమరావతి, మే 18ఆంధ్ర ప్రగతి**

రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధంగా ఉండాలని, జూన్ 1 నుంచి కాలువల్లోకి సాగునీరు విడుదల చేస్తామని మంత్రులు ప్రకటించారు. ఖరీఫ్-2026 సాగునీటి విడుదలపై మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. కాలువల్లో పూడిక తొలగింపు పనులను మే చివరికి పూర్తి చేయాలని **మిగతా 2లో..**

# భారత్, నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

**మొదటిపేజీ తరువాయి**

కేవలం సైనిక ఘర్షణ ద్వారా మాత్రమే ఏ సమస్యనూ పరిష్కరించలేమని మేము ఇద్దరం భావిస్తున్నాం. ఉక్రెయిన్, పశ్చిమాసియా ఘర్షణలు వీలైనంత త్వరగా ముగియడానికి, శాంతి స్థాపన కోసం జరిగే ప్రతి ప్రయత్నానికి మేము మా మద్దతును ఇస్తాం." అని మోడీ చెప్పారు.

**అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాలి**

నాలుగు ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా స్వీడన్ నుంచి నార్వే రాజధాని ఓస్లో చేరుకున్న కొద్ది గంటల్లోనే మోడీ, ఆ దేశ ప్రధాని స్టోర్తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ, అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. "పెరుగుతున్న ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సంస్థలలో సంస్కరణలు తీసుకురావడం అత్యవసరం. ఈ విషయంలో నేను, నార్వే ప్రధాని ఏకాభిప్రాయంతో ఉన్నాం. అంతేకాదు ఉగ్రవాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ సమూలంగా నిర్మూలించడం మన ఉమ్మడి బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు.

**నిజమైన స్నేహం**

గతేడాది పహల్గాంలో హిందూ పురుషులే లక్ష్యంగా జరిగిన పాక్ ప్రేరిపిత ఉగ్రదాడిలో, భారత్కు చెందిన 26 మంది పౌరులు మరణించారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన ప్రధాని మోడీ, ఆ క్లిష్ట సమయంలో భారత్కు నార్వే అందించిన మద్దతును కొనియాడారు. "నేను గత ఏడాదే నార్వేలో పర్యటించాల్సి ఉంది. కానీ పహల్గాం ఉగ్రదాడి కారణంగా ఆ పర్యటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఆ క్లిష్ట సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నార్వే, భారతదేశానికి అండగా నిలబడి, నిజమైన స్నేహాన్ని చాటుకుంది. ఈ రోజు నేను నార్వేను సందర్శిస్తున్న తరుణంలో, వారు చూపిన సంఘీభావానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను." అని మోడీ తెలిపారు.

**ఇంజినీరింగ్ విభాగాల్లో కీలక ఒప్పందాలు**

ఇటీవల భారత్, ఈయూ మధ్య చారిత్రక ఒప్పందం జరిగిందని, దీని వల్ల భారత్, నార్వేలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయన అన్నారు. "భారత్, నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. నార్వే నుంచి సాంకేతికత, పెట్టుబడులు భారత్కు వస్తున్నాయి. అలాగే వివిధ రంగాల్లో పరిశోధనల కోసం నార్వే నుంచి మేము సాయం తీసుకుంటాం. ఇంజినీరింగ్ విభాగాల్లోనూ ఇరుదేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. ఇస్రో, నార్వే స్పేస్ ఏజెన్సీల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. ఇక ఇరుదేశాల మధ్య ఉన్న గ్రీన్ స్ట్రేటజీ వల్ల ప్రపంచ దేశాలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మారిటైమ్ భద్రత విషయంలోనూ మేము నార్వేతో కలిసి పనిచేస్తున్నాం" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

# కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి**

మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్విందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్కే మద్దతు ఇచ్చారు.

# ఖరీఫ్ సాగుకు సిద్ధంగా ఉండండి

**మొదటిపేజీ తరువాయి**

అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. గత సీజన్లో 2025-26 ఖరీఫ్లో 99.35 లక్షల ఎకరాలకు 888 టీఎంసీల నీటి సరఫరా చేశామని, రబీ సీజన్లో 23.67 లక్షల ఎకరాలకు 153 టీఎంసీల నీరు అందించామని మంత్రులు తెలిపారు. రాష్ట్ర రిజర్వాయర్లలో 461 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని వెల్లడించారు. గోదావరి డెల్టాకు జూన్ 1 నుంచి సాగునీరు విడుదల చేయనున్నట్లు మంత్రులు ప్రకటించారు. కృష్ణా డెల్టాకు జూలై 1 నుంచి, నాగార్జున సాగర్ ఆయకట్టుకు జూలై చివరికి, కె.సి. కెనాల్కు జూలై 15 నుంచి, వంశధార ఆయకట్టుకు జూన్ 15 నుంచి సాగునీరు విడుదల చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు వర్చువల్ మీటింగ్ నిర్వహించారు. ఖరీఫ్-2026 ప్రణాళికలు, ఎల్ నినో ప్రభావంపై సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఎరువులు పక్కదారి పడితే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. యూరియా సరఫరా కోసం రైతులకు ప్రత్యేక కార్డులు అందజేస్తామని, అవసరం మేరకు ఆ కార్డు ద్వారా యూరియా తీసుకోవచ్చని తెలిపారు. ముందస్తు నిల్వలు వద్దని, రెండు-మూడు దశల్లో నానో యూరియా వినియోగించాలని సూచించారు. యుద్ధం కారణంగా యూరియా దిగుమతులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అందువల్ల యూరియాను అవసరం మేరకు మాత్రమే వాడాలని రైతులకు అచ్చెన్నాయుడు సూచించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి రైతాంగాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టిన వైసీపీ పాలకులు ఇప్పుడు రైతులపై సానుభూతితో మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 'వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిన్నది. రైతులకు సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందక ఇబ్బంది పడ్డారు. పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోయారు. రైతు భరోసా పేరుతో చెప్పినంత ఇవ్వకుండా మోసం చేశారని మంత్రి పేర్కొన్నారు. మామిడి రైతుల సమస్యలపై మాట్లాడే ముందు వైసీపీ హయాంలో ఉద్యాన రైతులు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో మొక్కజొన్న రైతుల పరిస్థితి దారుణంగా లేదా? కనీస మద్దతు ధర అమలులో విఫలం కాలేదా? రైతులు రోడ్లపై ఆందోళన చేసినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకుందా? కేవలం ప్రచార రాజకీయాలు తప్ప.. రైతు సంక్షేమం పట్టించుకున్నారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు సంబంధించిన ప్రతి అంశంపైనా సమీక్ష చేస్తున్నాం. నిజంగా రైతుల కోసం పని చేయాలనే ఉద్దేశం వైసీపీ నేతలకు ఉంటే చౌకబారు విమర్శలు మానాలని హితవు పలికారు.

## ఏపీలో 16,000 ఇ-సైకిళ్లు..

**ఆంధ్ర ప్రగతి అమరావతి, మే 18:**

రాష్ట్రంలో ఇంధన పొదుపును ప్రోత్సహించడంతో పాటు, పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సాహించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. విద్యుత్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ఒక ఉద్యమంగా మార్చాలని, దీనికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తొలి దశలో 16,000 ఎలక్ట్రిక్ సైకిళ్లను స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బందికి అందించాలని నిర్ణయించారు.సోమవారం నాడు సచివాలయం నుంచి ఈవీ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ సైకిళ్లు, వాహనాల వినియోగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యాలయ సిబ్బందికి అందించే 16,000 ఇ-సైకిళ్లను సులభ వాయిదాల (ఈఎంఐ) పద్ధతిలో ఇచ్చేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

సామాన్యులు కూడా ఈవీ వాహనాలను సులభంగా కొనుగోలు చేసేందుకు వీలుగా రుణాలు అందించేందుకు ఒక ప్రత్యేక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టం చేశారు. వాహనాలతో పాటు ఛార్జింగ్ స్టేషన్ల వంటి మౌలిక సదుపాయాల కల్పనపై కూడా దృష్టి సారించాలన్నారు. ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని కంపెనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.


## "విద్య"తోనే పేదరిక నిర్మూలన.

**ఆంధ్ర ప్రగతి అమరావతి, మే 18:** విద్యతోనే యువత తాము అనుకున్న ఉన్నత స్థాయి లకు ఎదగగలుగుతారని, తద్వారా సమాజాభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం కావాలని, విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు ద్వారా ఉచిత కార్పోరేట్ ఇంటర్ విద్య కోసం ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించేందుకు నిర్వహించిన లితాలీమ్ ఏ హునర్" ప్రవేశ పరీక్ష విజయవంతమైనట్లు సోమవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాలలో 27 కేంద్రాలలో ప్రవేశ పరీక్షను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. కార్పొరేట్ కళాశాలలో ఉచిత ఇంటర్ రెసిడెన్షియల్ విద్య కోసం వక్ఫ్ బోర్డు ద్వారా అర్హులైన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 7392 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.అయితే ప్రవేశ పరీక్షకు 6605 మంది హాజరయ్యారని,787 మంది హాజరు కాలేదని,89.35% హాజరు నమోదైనట్లు మంత్రి తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరైన వారిలో బాలికల శాతం ఎక్కువగా ఉన్నారన్నారు.పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత విద్య అభ్యసించేందుకు బలమైన పునాదులు వేయుటకు ఇంటర్మీడియేట్ విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ద్వారా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఇందు కోసం "తాలీమ్ ఏ హునర్" పథకం ద్వారా విద్యార్థులను ఎంపిక చేసేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహణ కు శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఈ పథకానికి మైనారిటీ వర్గాలతో పాటు అన్ని వైపుల నుండి ప్రభుత్వానికి, వక్ఫ్ బోర్డుకు, ముఖ్యమంత్రికి ప్రశంసల వెల్లువలు వచ్చాయన్నారు.తాలీమ్ ఏ హునర్ "పరీక్ష సజావుగా నిర్వహించినందుకు ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, మైనారిటీ శాఖ అధికారులు, సిబ్బందికి, ఇతర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందికి, విస్తృత ప్రచారం కల్పించిన పాత్రికేయులకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు.

# న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ అగ్రగామి

**మొదటిపేజీ తరువాయి**

యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా పేరిట యూఎస్ న్యూక్లియర్ ప్రతినిధులతో సోమవారం ఢిల్లీలో నిర్వహించిన సదస్సుకు మంత్రి నారా లోకేశ్ అతిథిగా హాజరై ప్రసంగించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ను అమలు చేస్తున్నామని అన్నారు. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యమని చెప్పుకొచ్చారు. ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరితరం రియాక్టర్ సిస్టమ్స్ వంటి ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలు, మాడ్యులర్ తయారీ, సప్లయ్ చైన్ పంపిణీ, స్కేలబుల్ వినియోగం నమూనాలకి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి లోకేశ్



వివరించారు. భారత్లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీరంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇది భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్కు ఒక చరిత్రాత్మక అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. ఏపీకి అనేక అదనపు ప్రయోజనాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. తమకు సువిశాలమైన తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, విస్తతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మకమైన పవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉందని చెప్పుకొచ్చారు. పర్యావరణ వ్యవస్థ ఆలోచనా విధానం ముఖ్యమని అన్నారు. సాంకేతిక సహకారాలు, తయారీ భాగస్వామ్యాలు, సప్లై చైన్ అభివృద్ధి, ఇంజనీరింగ్ ఎకోసిస్టమ్స్, రీసెర్చ్ భాగస్వామ్యాలు, స్కిల్లింగ్, వర్క్ఫోర్స్ అభివృద్ధి, పారిశ్రామిక ప్రమాణాలు, భవిష్యత్తు సాంకేతికల అమలుకు విశ్వసనీయ గ్లోబల్ భాగస్వాములతో పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి యూఎస్ ? ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ నివేదిత మెహ్రా స్వాగతం పలుకగా, న్యూక్లియర్ ఎనర్జీ ఇన్స్టిట్యూట్ ప్రెసిడెంట్, సీఈవో మారియా కోర్స్నిక్ హాజరయ్యారు.

## బుల్లెట్ వేగంతో రాయల్ ఎన్ఫీల్డ్ ఫ్యాక్టరీ

**మొదటిపేజీ తరువాయి**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాయల్ ఎన్ఫీల్డ్ సంస్థ ప్రతినిధులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. రాయల్ ఎన్ఫీల్డ్ సంస్థ సీఈఓ గోవింద రాజన్ నేతృత్వంలోని బృందం సీఎంను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా బుల్లెట్ మోటార్ సైకిల్ మోడళ్లను సీఎం పరిశీలించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. బు÷-లలెట్ మోటార్ సైకిల్ తయారీ యూనిట్కు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలను కల్పించటంపై ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాళ్లకుప్పం, వానల్లూరు గ్రామాల వద్ద రూ.2500 కోట్ల పెట్టుబడితో రాయల్ ఎన్ఫీల్డ్ తయారీ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి 18 నెలల్లోనే ఉత్పత్తి ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందని సీఎం పేర్కొన్నారు. రాయల్ ఎన్ఫీల్డ్ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ తయారీ యూనిట్లో అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ప్రధాన తయారీ ఎ÷-లాంట్తో పాటు టెస్టింగ్ ట్రాక్, పరిశోధనా కేంద్రం, వెండార్ పార్క్ ఎకోసిస్టమ్ కూడా నిర్మించనున్నట్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో ఆటోమొబైల్ రంగానికి కొత్త ఊపు రానుందని భావిస్తున్నారు. ఈ ఎ÷-లాంట్ ద్వారా ఏడాదికి సుమారు 9 లక్షల మోటార్ సైకిళ్లు ఉత్పత్తి చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అలాగే ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 15 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాయల్ ఎన్ఫీల్డ్ త్వరలో 'ఫ్లైయింగ్ ఫ్లీ అ6' పేరుతో ఎలక్టిక్ర్ వేరియంట్ మోడల్ను కూడా మార్కెట్లోకి తీసుకురానున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. భవిష్యత్తులో ఎలక్టిక్ర్ వాహనాల తయారీలో కూడా ఏపీ కీలక కేంద్రంగా మారే అవకాశం ఉందని ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఏపీలో 'ఎస్ఐఆర్'..

**మొదటిపేజీ తరువాయి**

సజ్జల వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం, జూన్ 15 నుంచి జూలై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. అనంతరం జూలై 21న ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాల స్వీకరణ, వాటి పరిష్కార ప్రక్రియను పూర్తి చేసి, చివరగా సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగినది కావడంతో, పార్టీ తరఫున నియమించిన కమిటీలు, నియోజకవర్గ ఇన్ఛార్జ్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.ఈ ఓటర్ల సవరణ క్రతువులో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని సజ్జల స్పష్టం చేశారు.

# గడువులోగా ప్రాజెక్టులు

**మొదటిపేజీ తరువాయి**

ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.

ఇటీవల కలెక్టర్ల సమావేశంలో 25 ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్ను ప్రకటించిన సీఎం, తాజా సమీక్షలో మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ 36 ప్రాజెక్టుల పనులను క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయాలని, భూసేకరణ, నిధుల కొరత లేకుండా చూడాలని ఆర్థిక శాఖ అధికారులకు సూచించారు.

**పోలవరం, ఇతర ప్రాజెక్టులపై సీఎం ఆదేశాలు**

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులను 2027 మార్చి 31 నాటికి, నిర్వాసితుల తరలింపును 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పోలవరం స్పిల్ వే వద్ద పర్యాటక ఆకర్షణగా ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని సూచించారు.

అలాగే వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలై నాటికి పూర్తి చేయాలని, హంద్రీ-నీవా కాలువ ద్వారా ఈ ఏడాదే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీటిని విడుదల చేయాలని, జలధార-జలహారతి కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలను పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఇరిగేషన్ క్యాలెండర్లోని 36 ప్రాజెక్టుల వివరాలు:**

1. కాటన్ బ్యారేజ్ గేట్స్ (ఫౌండేషన్) - జూన్ 2026
2. పోలవరం ఎడమ ప్రధాన కాలువ - జూలై 2026
3. గుంటూరు ఛానల్ ఆధునీకరణ (ఫౌండేషన్) - జూలై 2026
4. వెలిగొండ ఫేజ్ - 1 - ఆగస్టు 2026
5. తుంగభద్ర కొత్త గేట్లు - జూన్ / జూలై 2026
6. హంద్రీ నీవా బ్రాంచ్ (ఫౌండేషన్) - ఆగస్టు 2026
7. గాలేరు నగరి (ఫౌండేషన్) - ఆగస్టు 2026
8. నేరడి బ్యారేజ్ (ఫౌండేషన్) - నవంబర్ 2026
9. మద్దువలస ఫేజ్-2 - జనవరి 2027
10. హీర మండలం ఎత్తిపోతల పథకం - ఏప్రిల్ 2027
11. నాగావళి - చంపావతి నదుల లింక్ - జూన్ 2027
12. పోలవరం ప్రాజెక్ట్ - జూన్ 2027
13. బుడమేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ - జూన్ 2027
14. ముక్త్యాల ఎత్తిపోతల పథకం - జూన్ 2027
15. వంశధార ఫేజ్-2 స్టేజ్-2 (హిర మండలం బ్యారేజ్) - జూలై 2027
16. చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 1 - జూన్ / జూలై 2027
17. హంద్రీ-నీవా ఫేజ్-2 (నీవా బ్రాంచ్ కెనాల్ వరకు) అక్టోబర్ 2026
18. తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ - జూలై 2027
19. నీవా బ్రాంచ్ కెనాల్ (మూలపల్లి వరకు) జనవరి 2027
20. మూలపల్లి లిఫ్ట్ - డిసెంబర్ 2027
21. మడకశిర బ్రాంచ్ కెనాల్ వైడెనింగ్ - డిసెంబర్ 2027
22. ఝంఝావతి రిజర్వాయర్ - డిసెంబర్ 2027
23. వేదవతి ఎత్తిపోతల పథకం - జూన్ 2028
24. భైరవాని తిప్ప - జూన్ 2028
25. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ - జూన్ 2028
26. జీఎన్ఎస్ఎస్ కెనాల్ (కడప వరకు) జూన్ 2028
27. సోమశిల-స్వర్ణముఖి లింక్ జూన్ 2028
28. శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ వైడనింగ్ డిసెంబర్ 2028
29. తారక రామతీర్థ సాగర్ డిసెంబర్ 2027
30. మహేంద్ర తనయ జూలై 2027
31. గజపతినగరం బ్రాంచ్ కెనాల్ జూలై 2027
32. గాలేరు-నగరి (కడప, కోడూరు వరకు) డిసెంబర్ 2028
33. కోడూరు-బాలాజీ సాగర్ డిసెంబర్ 2028
34. గోదావరి డెల్టా మోడ్రనైజేషన్ జూన్ 2028
35. పెన్నా-సర్వేపల్లి డిసెంబర్ 2026

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం19 మే 2026

# జన గణన లో పురోగతి తీసుకొని రావాలి



..జలధార-జలహారతి ఉన్న పనులను వేగవంతంగా పూర్తిచేయాలి.

..ఉపాధి హామీ శ్రామికులకు పనులు కల్పించడంలో పురోగతి తీసుకొని రావాలి.

..ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలి.

..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు, మే 18:** జన గణన లో పురోగతి తీసుకొని వచ్చి, రాష్ట్రంలో కర్నూలు జిల్లాను ఉన్నత స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను, తహసిల్దార్ లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి సెన్సస్, హౌసింగ్, బడి పిలుస్తుంది, జలధార – జలహారతి తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన లో వెనుకబడి ఉన్నామని, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేటర్స్ ఫీల్డ్ కి వెళ్తున్నారా లేదా, టార్గెట్ ఎంత, ఎంత సాధించారు అన్న వివరాలను ఎప్పటికపుడు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఎన్యూమరేటర్స్ ఏ విధంగా చేస్తున్నారని పరిశీలించడానికి క్షేత్ర స్థాయిలో తనిఖీ లు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిన్నటి రోజున 22 వేలు లక్ష్యం ఉంటే కేవలం 4 వేలే చేశారని కలెక్టర్ ఆదోని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు? ఈ విధంగా చేస్తే నిర్దేశించిన లక్ష్యాలను సాధించలేమన్నారు. 12 వేలు లక్ష్యం ఉంటే కేవలం 4 వేలు చేశారని కలెక్టర్ ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. రేపటిలోగా పెండింగ్ లక్ష్యాలను పూర్తి చేసి, పురోగతిని మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా జన గణన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జలధార జలహారతి కి సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. అదే విధంగా ప్రారంభమైన పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి ఎక్సవేటర్ లు ఏర్పాటు చేశామని, వీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకొని త్వరితగతిన పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రామికులకు ఉపాధి పనులు కల్పించడంలో గోనెగండ్ల, పెద్ద కడుబూరు, కోసిగి, బెలగల్, కృష్ణగిరి, ఓర్వకల్లు మండలాలు వెనుకబడి ఉన్నాయన్నారు. ఉపాధి పనులు పనులు కల్పించడంలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. ఉపాధి పనులు కల్పించకపోవడం ద్వారా ఎన్ఎమ్ఎమ్ఎస్ అటెండెన్స్ పురోగతి వెనుకబడి ఉందన్నారు. గ్రామాల్లో అబ్జర్వేషన్ వెల్స్ లో ఎక్కడ ఎంత వాటర్ ఉంది అనేది అబ్జర్వేషన్ చేసి, మనం ఈ వర్క్స్ అన్నీ చేసిన తర్వాత, మళ్ళీ వర్షాలు పడిన తర్వాత



ఎంత వచ్చిందనే వివరాలు ఉండాలని సంబంధిత పనులు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో చేయించాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు.

బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సెంటర్ల నుండి వచ్చే పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోని క్లాస్ 1 లో చేర్పించాలన్నారు. తద్వారా అడ్మిషన్ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) చాలా బాగున్నాయన్నారు. అంగన్‌వాడీ నుండి క్లాస్ 1 కి వచ్చే అడ్మిషన్ల శాతం ప్రస్తుతం చాలా తక్కువగా ఉందని, దీనిని మెరుగుపరచాలన్నారు. రీ-అడ్మిషన్లు (ప్రైవేట్ నుండి ప్రభుత్వ స్కూళ్లకు) ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. వసతులు సరిగ్గా లేని, అలాగే అన్ని సబ్జెక్టులకు కలిపి ఒకే టీచర్ ఉన్న ప్రైవేట్ పాఠశాలల (సి-కేటగిరీ స్కూళ్లు) నుండి పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఈ రీ-అడ్మిషన్ల శాతం కేవలం 1.85% మాత్రమే ఉందని, కాబట్టి ఈ శాతం ను మెరుగుపరచాలన్నారు. దీనిపై మండల విద్యాధికారులతో మండలాల వారీగా సమీక్ష జరపాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు. ఎన్రోల్మెంట్ ప్రక్రియలో ఆదోని, కర్నూలు అర్బన్, కోడుమూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

హౌసింగ్ కి సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం మొత్తం 5,915 ఇళ్ల నిర్మాణాలను ఆగస్టు 15 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజినీర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ నెలలో ఆర్ఎల్ దశలో ఉన్న 1,680 ఇళ్లను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలను సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా, పీఎంఏవై గ్రామీణ్ పథకానికి సంబంధించి సర్వే పూర్తయిన దరఖాస్తులపై గ్రామసభలను జూన్ 10వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్వర్ణగ్రామస్వర్ణవార్డు సిబ్బంది ద్వారా కౌశలం పరీక్షలను నిర్వవిస్తుందన్నారు. నమోదు చేసుకున్న ప్రతి ఒక్క అభ్యర్థి పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్ష తేదీ, సమయం వివరాలు అభ్యర్థులకు డిజిటల్ అసిస్టెంట్ సిబ్బంది 2 రోజుల ముందే చెప్పే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, గ్రౌండ్ వాటర్ ఎస్ఈ, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డిఈఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, జిల్లా సెన్సస్ ఇంచార్జి నోడల్ అధికారి దీపక్ భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ డీజిల్ ధరల పెంపును ఖండిస్తూ.. వైసీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 18:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం...పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా వైసిపి శ్రేణులు సమరశంఖం పూరించాయి. నంద్యాల జిల్లాలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో భారీ శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు.ఎన్నికల సమయంలో ఇంధన ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక ప్రజలపై అదనపు భారాన్ని మోపడాన్ని వైసిపి తీవ్రంగా ఖండించింది. నంద్యాల నూనెపల్లె ఉదయానంద రెసిడెన్సి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఈ శాంతియుత నిరసన ర్యాలీ సాగింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, వైసిపి సిఇసి సభ్యులు పీపీ నాగిరెడ్డితో పాటు ముఖ్య నేతలు, కార్యకర్తలు ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న పి జి ఆర్ ఎస్ (గ్రా+=వా) లో డిఆర్ఓ రాము నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ...."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో తామే అధికారంలో ఉన్నామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. పెరిగిన ధరల నియంత్రణపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్,




డీజిల్ ధరలు అమాంతం పెరిగాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై 31 శాతం వ్యాట్ భారాన్ని మోపుతోందని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రోడ్ డెవలప్మెంట్ టాక్స్ పేరుతో రకరకాల పన్నులు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఈ పన్నుల ద్వారా వచ్చే ఆదాయం కేవలం రాష్ట్ర ఖజానా నింపుకోవడానికే తప్ప.. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కాదని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి అదనపు సుంకాన్ని తగ్గించాలని, రూపాయి భారం కూడా లేకుండా ప్రజలకు ఉపశమనం కలిగించాలని" వైసిపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో... మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డా. శశికళ రెడ్డి, కల్లూరి రామ



లింగా రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు విజయ శేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసిపి నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దేవ నగర్ భాష, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్ రవికుమార్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవి రమణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి శంకర్ నాయక్, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు వైసిపి మాజీ కౌన్సిలర్లు మండల స్థాయి నాయకులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం సహకారం.

..కలెక్టరేట్ ఆవరణంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి పరికరాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.





**ఆంధ్ర ప్రగతి కర్నూలు, మే 18:** దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు వీలుగా ప్రభుత్వం తగిన సహకారం అందజేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివ్యాంగులకు ట్రై సైకిళ్లు 08, వీల్ చైర్స్ 06, వినికిడి లోపం ఉన్న ఇద్దరికి 02 వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు. శారీరక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతోమంది దివ్యాంగులు విద్య, ఉద్యోగాలు, క్రీడలు మరియు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. వారికి అవసరమైన సదుపాయాలు, ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత ఆత్మస్థైర్యం కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. దివ్యాంగుల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌తో మాట్లాడుతూ... ఇప్పటివరకు దివ్యాంగులకు అందజేసిన సహాయక పరికరాల వివరాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఈ అంశంపై కొన్ని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో అర్హులైన దివ్యాంగులకు మాత్రమే పరికరాలు అందించాలన్నారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి, వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాయస్ ఫాతిమా, సిబ్బంది, లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ"రస్తా"లో నాకు హక్కు ఉందని.. అన్నపై దౌర్జన్యం.

## ..జిల్లా ఎస్పీకి ఫిర్యాదు.

**ఆంధ్ర ప్రగతి మహానంది మే 18:**
నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఓ సన్నపాటి రైతు తనకు ఉన్న 551,552,551 సర్వే నెంబర్లలో మొత్తము 1,ఎకరా 75 సెంట్లు భూమి మా పెద్దల నుండి సంక్రమించింది అందులో అరటి పసుపు మినుములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తెలుగు చిన్న కాశన్న. తన పొలం పక్కనే తన చిన్నాన కొడుకు పొలం 1, 10 సెంట్లు పొలం దానికి రస్తా వంక వెంబడి ఉంది. తన చిన్నాన కొడుకు వంకరస్తాలో వెళ్ళలేక ఇబ్బంది పడుతుంటే తన చిన్నాన కొడుకే కదా అని మానవత్వంతో తన పొలంలో నుండి తిరగనిస్తే దురాలోచనతో రస్తాను తనకు శాశ్వతంగా రస్తాగా మార్చుకోవాలని పలు విధాలుగా కుట్రలు చేశాడు. తన పై ద్వేషం పెంచుకొని నేను వేసిన పసుపు పంటకు నీరు పెట్టే పైపులకు నిప్పు పెట్టాడు.ఊర్లో పెద్ద మనుషులు సర్ది చెప్పడంతో ఊరుకున్నాను. ఆ తర్వాత అరటి పంటను ట్రాక్టర్ తో తొక్కించడంతో మహానంది పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు అతని చేత స్వల్ప నష్టపరిహారం కింద ఇప్పించారు అయినా చిన్నాన్న కొడుకే కదా అని ఓర్చుకోవడం శాపంగా మారింది. అప్పటినుండి



నీకు పొలమే లేకుండా చేస్తానని మహానంది ఎమ్మార్వో వద్ద తనకు అనుకూలంగా పని చేసి పెట్టమని మహానంది ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్న విషయంలో ఎమ్మార్వో పిలిచి పరసకు మీ అన్న కాశన్న రస్తాలో వెళ్ళమంటే రస్తాలో తిరగాలి లేదంటే నీకు ఉన్న వంకరస్తాలోనే తిరగాలని చెప్పడం జరిగింది.ఏదైనా సమస్య ఉంటే కోర్టుకు వెళ్లాలని కూడా సూచించింది. తెలుగు నరసింహాకు రస్తాలో హక్కు లేదని తేల్చి చెప్పినప్పటినుండి.తన పై పగ పెంచుకొని నీ అంతు తేలుస్తానని బెదిరిస్తు. ఈ మధ్యనే నాకు ఎలాంటి నోటీసులు లేకుండా నా పొలంలో పంట ఉండగానే కొలతలు వేశారు. ఇలా పలు విధాలుగా వేధింపులకు గురి చేస్తూ సినిమా చూపిస్తానంటూ నన్ను నా కుటుంబాన్ని చిత్రహింసలకు గురి చేస్తూ.తనకు పలుకుబడి ఉందని నిన్ను ఏమి చేసినా అడిగే వారు లేరని నీవు ఎక్కడ



ఫిర్యాదు చేసుకున్న చెల్లకుండా చేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తు. రెండు రోజుల క్రితం తెలుగు చిన్న కాశన్న పొలం పక్క నుండి పెద్ద పశువుల మంద వెళ్లి సమయంలో కంచ తొలగిస్తే పశువులు అరటి చెట్లను తినివేస్తాయనే దురుద్దేశంతో కంచ తొలగించడంతో సుమారు 60 అరటి చెట్లను పశువుల మంద నాశనం చేశాయి ఇదేమని అడిగితే ఇంతటితో అయిపోలేదు ఇకనుండి సినిమా చూపిస్తానంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడు. భయభ్రాంతులకు గురైన తెలుగు చిన్న కాశన్న అతనికి రస్తాలో హక్కు ఉన్నట్లు పత్రాలు ఉంటే నిరభ్యంతరంగా తీసుకోమనండి లేదంటే నా పొలం నాకు వదిలేయమని నాకూ న్యాయం చెయ్యమని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేస్తూ పోలీస్ పిజిఆర్ఎస్ లో నేడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తూ తనకు ప్రాణ బిక్ష పెట్టాలని ఈ సమస్యను పోలీసు వారే పరిష్కరించాలని నమస్కరిస్తూ విజ్ఞప్తి చేశాడు

# శ్రీ బుగ్గరామేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం.

..ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్, మే 18:** నంద్యాల మండలం కానాల గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బుగ్గరమేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డు) ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఎంపికైన దేవస్థానం చైర్మన్ శ్రీ బి. కిరణ్ కుమార్ రెడ్డి మరియు పాలక మండలి సభ్యులు భగవంతుని సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలక మండలికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం కలిగిన బుగ్గరమేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టను కాపాడుకుంటూ, భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత నూతన పాలకమండలిపై ఉందన్నారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.దేవస్థానం చైర్మన్ గా బి. కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు సభ్యులు మల్లిశెట్టి వరలక్ష్మి , కొప్పెర తిరుమలమ్మ, పార్వ వెంకటేశ్వర్లు, కె. నాగరాజరావు, బోయ గురుమ్మ, కానాల వెంకటలక్ష్మి , బి. పెద్ద పాములేటి, సి.హెచ్. వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బి. ప్రదీప్ కుమార్ రెడ్డి, బి.శేఖర్ రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, త్రిలింగేశ్వర్ రెడ్డి, భూపాల్ రెడ్డి , ఈవో స్వర్ణముఖి, హరిచంద్ర రెడ్డి మరియు స్థానిక నాయకులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు, ఆలయ అర్చకులు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన బోర్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

..ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి.

..పిటిషనర్లకు స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలి.

- సంతృప్తి శాతం పెంచాలి.

..జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు, మే 18:** ప్రజా సమస్యల పరిష్కారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి, పరిశీలన చేసి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్



కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న అర్జీల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ, బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్ స్పష్టంగా, అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. ఒకవేళ సమస్యను వెంటనే పరిష్కరించలేని పరిస్థితి ఉంటే, అందుకు గల కారణాలను కూడా పిటిషనర్లకు పూర్తిగా వివరించాలని ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. "రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, సునీత, శివప్రసాద్ రెడ్డి,రామసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ లెక్చరర్‌కు డాక్టరేట్ ప్రదానం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 18:**
నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న డి. రామశేఖర్‌కు మణిపూర్ ఇంఫాల్‌లోని 'బిర్ తికేంద్రజిత్ యూనివర్సిటీ' డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. "ఎ క్రిటికల్ అనాలసిస్ ఆఫ్ ఐపీఓ అండర్‌ప్రైసింగ్ అండ్ లాంగ్-టర్మ్ పర్ఫార్మెన్స్ ఇన్ ది ఇండియన్ క్యాపిటల్ మార్కెట్ అనే అంశంపై ఆయన చేసిన విశిష్ట పరిశోధనకు గాను ఈ పిహెచ్‌డీ లభించింది. ప్రొఫెసర్ డాక్టర్ ఎ. కె. చౌధరి పర్యవేక్షణలో రామశేఖర్ ఈ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు.



**-కళాశాలకు గర్వకారణం: ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ**
కామర్స్ అధ్యాపకుడు రామశేఖర్‌కు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆయన సాధించిన ఈ ఘనత కళాశాలకే గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది మరియు మిత్రులు రామశేఖర్‌ను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నంద్యాలలో ఘనంగా 'సూర్యన్ చిల్డ్రన్స్ హాస్పిటల్' ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్ , మాజీ ఎమ్మెల్యే భూమా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 18:**
నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు (మున్సిపల్ స్టేడియం సమీపంలో) నూతనంగా అధునాతన వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన "సూర్యన్ చిల్డ్రన్స్ హాస్పిటల్" సోమవారం నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల పరిసర ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా పసిపిల్లలు, నవజాత శిశువులకు మెరుగైన, అధునాతన వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ హాస్పిటల్ ప్రజల నమ్మకాన్ని చూరగొనాలని ఆకాంక్షించారు. ఈ హాస్పిటల్‌లో 'మదర్లీ కేర్ ఫర్ ఎవ్రీ చైల్డ్స్ హెల్త్' (ప్రతి బిడ్డ ఆరోగ్యానికి తల్లిలాంటి సంరక్షణ) అనే నినాదంతో పూర్తి స్థాయి వైద్య







సేవలు అందించనున్నారని తెలిపారుఅడ్వాన్స్ లెవెల్ ఇఇఇ సౌకర్యాలు 24 గంటల అత్యవసర వైద్య సేవలు, NICU -- PICU (నవజాత శిశువుల, పిల్లల తీవ్ర నిఘా విభాగాలు), పిడియాట్రిక్ సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు డాక్టర్ పి. నయన్ బాబా నంద్యాలలోనే మొట్టమొదటి పిడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ పిల్లల అత్యవసర వైద్యంలో ప్రత్యేక నిపుణులు మరియు డాక్టర్ ఇ.కె. సునీత్ ప్రముఖ కన్సల్టెంట్ పిడియాట్రీషియన్ అండ్ నియోనాటాలజిస్ట్ ఆధ్వర్యంలో ఈ హాస్పిటల్ నడుస్తుందని తెలిపారుఈ కార్యక్రమంలో ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, గుద్దేటి వెంకటేశ్వర్లు, మంచాల భాస్కర్ రెడ్డి, ఎన్జీవో కాలనీ రామిరెడ్డి, తిరుమల పునీత్ డాక్టర్ అనిల్ కుమార్, నూనెపల్లె జేపీ, బ్యాంకు తిమ్మయ్య, రమణయ్య గౌడ్, మద్దులు, అవినాష్ రెడ్డి, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు , పలువురు ప్రముఖులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో 'కమలం' వికసించాలి.


--నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపు.

--కోవెలకుంట్లలో బీజేపీ పదాధికారుల విస్తృత స్థాయి సమావేశం.










**ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల మే 18:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనమే లక్ష్యంగా శ్రేణులు కదలాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపునిచ్చారు. కోవెలకుంట్ల మండల బీజేపీ పదాధికారుల ముఖ్య సమావేశం సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు లోకేశ్వర రెడ్డి అధ్యక్షతన స్థానికంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అభిరుచి మధు.. మండలంలో పార్టీ పనితీరు, సంస్థాగత నిర్మాణంపై సుదీర్ఘంగా సమీక్షించారు.

**గ్రామస్థాయి నుంచి గట్టి పునాది..**
సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ, ఎన్నికల్లో పార్టీ గెలుపునకు బూత్ స్థాయి కమిటీలే కీలకమని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం ద్వారానే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ భవిష్యత్తుకు అత్యంత కీలకమని, గ్రూపు రాజకీయాలకు తావులేకుండా, నాయకులంతా ఏకతాటిపైకి వచ్చి బీజేపీ గెలుపే ఏకైక లక్ష్యంగా పనిచేయాలన్నారు మండల బీజేపీ అధ్యక్షుడు లోకేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. కోవెలకుంట్ల మండలంలో పార్టీ పటిష్టతకు శ్రేణులన్నీ అంకితభావంతో పనిచేస్తున్నాయని వివరించారు. జిల్లా నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి గ్రామంలోనూ పార్టీ జెండా ఎగురవేసేలా, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు.

**సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:**
రాబోయే రెండు వారాల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ పూర్తి చేయడం, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీ గ్రాఫ్‌ను పెంచడం.మండల, జిల్లా స్థాయి నాయకుల క్రమబద్ధమైన పర్యవేక్షణ ద్వారా కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం.ఈ కార్యక్రమంలో మండల, జిల్లా స్థాయి బీజేపీ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల పదాధికారులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ప్రజా సమస్యల పరిష్కారమే 'జనతా వారధి' ధ్యేయం.!

-- అవుకు మండల కేంద్రంలో జనతా వారధి'కి వెల్లువెత్తిన వినతులు. -ప్రజల నుండి వినతుల స్వీకరణ -పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు

---తహసిల్దార్, ఎంపీడీవోలకు ఫిర్యాదుల అందజేత.. --త్వరితగతిన సమస్యల ను పరిష్కరించాలని అధికారులను కోరిన అభిరుచి మధు.

**ఆంధ్ర ప్రగతి అవుకు మే 18:**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అవుకు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన 'జనతా వారధి' కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. అవుకు మండల బీజేపీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజల నుంచి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**అధికారుల చుట్టూ తిరిగే పని లేకుండా..**
గ్రామాల్లో క్షేత్రస్థాయి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు అండగా నిలిచేందుకే ఈ 'జనతా వారధి'ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు తెలిపారు. భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, తాగునీరు, పారిశుధ్యం మరియు స్థానిక మౌలిక



వసతులపై ప్రజలు ఫిర్యాదులు సమర్పించారు.

**తహసిల్దార్, ఎంపీడీవోలకు వినతులు**
ప్రజల నుండి సేకరించిన అర్జీలను అభిరుచి మధు, మండల అధ్యక్షుడితో కలిసి స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం



కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు చొరవ చూపాలని కోరారు.
దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ.. అర్జీలను పరిశీలించి చట్టపరిధిలో వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ పై నంద్యాల వమండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు సమీక్ష

**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 18:**
నంద్యాల మండలములోని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి వ్యవసాయ విస్తరణ అధికారులకు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలపై మరియు రాబోయే ఖరీఫ్ సీజన్ సన్నద్ధత పై మండల వ్యవసాయ అధికారి నంద్యాల శ్రీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ కాలంలో ఇల్లినో ప్రభావం పై ,అలాగే దానిని ఎదుర్కోవటానికి చేపట్టవలసినా ప్రత్యామ్నాయ చర్యలపై , ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకుగాను వివిధ రకాల పంటలకు సంబంధించిన అనగా 25 నుంచి 30 రకాల విత్తనాలను ఒక కిట్ లాగా తయారు చేసి రైతులకు అందించి, తొలకరి వర్షాలు కురిసిన వెంటనే పొలాల్లో విత్తుకోవాలని రైతులకు సూచించాలని రైతు సేవా సిబ్బందికి చెప్పడం జరిగినది. ఈ విధంగా చేయుట వలన భూమి నిరంతరం పచ్చదనంతో కప్పబడి , తదుపరి వర్షాకాలంలో సాగు చేసే పంటలకు సేంద్రీయ ఎరువుగా ఉపయోగపడుతుందని, అలాగే భూమిలో సూక్ష్మజీవుల సంఖ్య వృద్ధి చెందుతుందని, భూమి నీటిని నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుందని అలాగే మొక్కలకు అవసరమైన అన్ని పోషకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ ఖరీఫ్ కాలంలో రాబోవు ఎల్నినో ప్రభావాన్ని పంటలు తట్టుకోగలవని, కావున రైతులు తప్పనిసరిగా ఈ పద్ధతిని ఆచరించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామాల నుండి మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష కేంద్రానికి పంపించాలని తెలిపారు. అలాగే కౌలు రైతులు పంట సాగుదారు హక్కు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకొనే విధంగా ప్రోత్సహించాలని, అలాగే యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పి చాలని సూచించారు.



# భూ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలి



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 18:** భీమవరం గ్రామంలో, గతంలో 30 సంవత్సరాల క్రింద, ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,పేద ప్రజలకు సీలింగ్ భూమిని పంపిణీ చేసింది. లబ్ధిదారులు వర్ష ఆధారంగా పంటలు పండించుకుని జీవిస్తున్నారు. లబ్ధిదారులు కొందరు ఊర్లో లేకపోవడంతో, భూమిలేని పేదలు కొందరు సాగు చేసుకుంటున్నారు. 150 ఎకరాల సీలింగ్ భూమిలో ,భూమిలేని నిరుపేదలు 60 ఎకరాలు సాగు చేసుకుంటూ ఉన్నారు. గత ప్రభుత్వాలు ఇళ్ల పట్టాల కొరకు 10 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు. కొందరికి రెవిన్యూ రికార్డుల హక్కులు ఉన్నప్పటికీ మీకు వేరే చోట భూమి చూపిస్తామన్నారు. ఇంతవరకు చూపలేదు. సాగులో ఉన్న వారికి రెవిన్యూ రికార్డుల్లో హక్కులు కల్పించి, పట్టాలివ్వాలని గతంలో రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై ఏపీడీఎస్ వ్యవస్థాపకులు కొమ్ముపాలెం శ్రీనివాస్; న్యాయ,మైనాటి శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ ఎమ్ డి ఫరుక్ గారికి లబ్ధిదారులతో కలిసి మెమరండాన్ని అందించారు. మంత్రి వెంటనే స్పందించి ఆర్డీఓకు ,ఎమ్మార్వో వారితో మాట్లాడి ,ఈ భూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడిఎస్ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ గ్రామ అధ్యక్షులు పులి రాజు లబ్ధిదారులు పాల్గొన్నారు

# మహానందిలోఅన్నదానానికి ఏఈ ప్రభాకర్ రెడ్డి విరాళం.




**ఆంధ్ర ప్రగతి మహానంది మే 18:**మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళం అందజేశారు. సోమవారం మహానంది మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి దంపతులు ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డికి రూ.10,116 వేలు భక్తితో అందజేశారు.విరాళం అందజేసిన దాతను శేష వస్త్రాంతో సత్కరించి, బాండు, ప్రసాదాలు అందజేశారు.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLISHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 114 ఫిర్యాదులు.


..ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 18:**
నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అర్జీదారుల నుండి 114 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్ట పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు.
అనంతరం చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా మరియు ఫిర్యాదులను పునరావడం కాకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

# ప్రైవేట్ స్కూల్లు నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేస్తాం.

ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల చేరికలే లక్ష్యం
- బడిబాటలో ప్రత్యేక అధికారుల ఫీల్డ్ విజిట్స్.
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




**ఆంధ్ర ప్రగతి మహానంది మే 18:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను భారీ స్థాయిలో పెంచేందుకు చేపడుతున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం బడి పిలుస్తోంది కార్యక్రమం పై అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "బడి పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి చేరికలను పెంచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ మేరకు మంగళవారం అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటనలు నిర్వహించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు తమ మండలాల్లో, మున్సిపల్ ప్రత్యేక అధికారులు ఆయా మున్సిపాలిటీల్లో, ఆర్డీవోలు తమ నియోజకవర్గ పరిధిలో ప్రత్యక్షంగా పర్యటించి విద్యార్థుల చేరికల పురోగతిని సమీక్షించాలని సూచించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు పూర్తిచేసుకున్న దాదాపు 10 వేల మంది పిల్లలు ఉన్నప్పటికీ, వారిలో కేవలం 6,500 మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరారని కలెక్టర్ వెల్లడించారు. మిగిలిన పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస వసతులు కూడా లేని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు రేకుల షెడ్లు, అసంపూర్తి భవనాల్లో నడుస్తున్నప్పటికీ తల్లిదండ్రులను ఆకర్షిస్తూ పిల్లలను చేర్చుకుంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.
ప్రభుత్వం అందిస్తున్న "తల్లికి వందనం" వంటి పథకాల డబ్బులను లక్ష్యంగా చేసుకుని నాణ్యతలేని విద్యాసంస్థలు కొనసాగుతున్న నేపథ్యంలో.... అనుమతులు లేకుండానే ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ తరగతులు నిర్వహిస్తూ మూడు సంవత్సరాల చిన్నారులను కూడా నర్సరీ, ఎల్కేజీల్లో చేర్చుకుంటున్న పాఠశాలలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయడంతో పాటు, అక్రమ అనుమతులు మంజూరు చేసినట్లు తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అంగన్వాడీ ఆయాలు, అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమిష్టిగా తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలల్లోని సదుపాయాలు, నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ఇప్పటికే దాదాపు 500 మంది పిల్లలను గుర్తించినట్లు వెల్లడిస్తూ, వారిని వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేరికల డ్రైవ్ సమయంలో స్కూళ్లలో హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు అవసరమైతే తమ వాహనాల్లోనే పిల్లలను తీసుకువెళ్లి స్కూళ్లలో చేర్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పేద కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి ప్రత్యేక అధికారి తన పరిధిలో కనీసం ఒక గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతూ అక్కడి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# కానాల గ్రామంలో ఘనంగా జలధార - జల హారతి

-100 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ , మే 18:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జలవనరుల శాఖ ఆధ్వర్యంలో నంద్యాల మండలం కానాల గ్రామంలో "జలధార – జల హారతి" 100 రోజుల కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత" అనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు.నీటి భద్రతను పెంపొందించడం మరియు సాగు నీటి సంఘాలను మరింత బాధ్యతాయుతంగా భాగస్వామ్యం చేయడమే లక్ష్యన్నారు . ఈ అవగాహన మరియు అభివృద్ధి కార్యక్రమం నంద్యాల వ్యాప్తంగా 100 రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతాయి అన్నారు. జలవనరుల శాఖ, నంద్యాల జిల్లా వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు గ్రామాల వారీగా సాగనున్నాయని తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, సాగునీటి వనరుల రక్షణలో మరియు నిర్వహణలో సాగునీటి సంఘాలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. 100 రోజుల పాటు జరిగే ఈ జల సంరక్షణ ఉద్యమంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జలవనరుల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల తీరు ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి

.ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలి.
..జిల్లా రీఓపెన్ శాతాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు.
..పీజీఆర్ఎస్ ద్వారా 321 అర్జీలు స్వీకరణ.
..జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 18:**
ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను అధికారులు సానుకూల దృక్పథంతో పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా చరవాణి ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ శాఖల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్వో రామునాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఆర్డీఓలు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యాలయ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదులపై సంబంధిత శాఖ అధికారులు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ, పంచాయతీరాజ్, పోలీసు, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, వాటర్ రిసోర్సెస్, ఆర్టీసీ, సమగ్ర శిక్ష, స్వర్ణగ్రామ్–స్వర్ణవార్డ్, ఐసీడీఎస్, సాంఘిక సంక్షేమం, ఆర్ అండ్ బీ శాఖల అధికారులు మాత్రమే ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన శాఖల అధికారులు కూడా ఇదే విధానాన్ని అనుసరించడంలో ఎందుకు విఫలమవుతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. ఫిర్యాదుదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, ప్రజలకు అర్థమయ్యే సరళమైన తెలుగు భాషలో ఉండాలని సూచించారు. "సంబంధం లేదు" వంటి నిర్లక్ష్య సమాధానాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆంగ్ల భాషలో సమాధానాలు ఇవ్వడం వల్ల గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. పాములపాడు మండలానికి చెందిన ఒకే ఫోటోను పది రకాల అర్జీలకు అప్‌లోడ్ చేయడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో గత శుక్రవారం ఆళ్లగడ్డలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 578 అర్జీలు అందినట్లు చెప్పారు. వాటిని 88 మంది అధికారులకు పంపించామని, ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అనుమతులు, ధ్రువపత్రాలు కూడా వేగంగా జారీ చేయాలని సూచించారు. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా మే 22న ఆళ్లగడ్డలో నిర్వహించే ప్రత్యేక ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు వ్యక్తిగత వాహనాల్లో కాకుండా జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ప్రత్యేక బస్సులో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎం అర్జీల పరిష్కారంలో రీఓపెన్ శాతం తగ్గించేందుకు అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి స్థాయిలో రీఓపెన్ శాతం 17.7గా, ఉప ముఖ్యమంత్రి స్థాయిలో 15.29గా ఉండగా, జిల్లాలో ప్రస్తుతం 9.4 శాతం ఉందని తెలిపారు. దీన్ని 5 శాతానికి తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 162 అర్జీల స్వీకరణ**
భూ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ఇప్పటివరకు 162 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 9, అడంగల్ సవరణలకు సంబంధించినవి 35, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22–ఏ భూములకు సంబంధించినవి 14, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 27, రెవెన్యూ కోర్టు విచారణలు మరియు ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 26, సర్వే మరియు రీ–సర్వేలకు సంబంధించినవి 47, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 4 అర్జీలు ఉన్నాయని వివరించారు.
నంద్యాల మండలం పొన్నాపురం కాలనీకి చెందిన మల్లెల కుమారి గత 25 సంవత్సరాలుగా అదే గ్రామంలో నివసిస్తున్నప్పటికీ తనకు స్వంత ఇల్లు లేదని, స్థలం కేటాయించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి సమర్పించారు.పాణ్యం మండలంలోని 172 రైల్వే గేట్ సమీప ప్రాంత రైతులు జిందాల్ పరిశ్రమకు సంబంధించిన బొగ్గు రవాణా వల్ల బొగ్గు ధూళి వ్యవసాయ భూములపై పడుతూ పంట దిగుబడులు తగ్గుతున్నాయని, సాగునీరు కూడా కలుషితమవుతోందని ఫిర్యాదు చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.నంద్యాల మండలం నూనెపల్లె గ్రామానికి చెందిన ఆర్. లక్ష్మిరెడ్డి తనకు చెందిన పొలానికి వెళ్లే దారిని పక్క భూమి యజమానులు నిరోధిస్తున్నారని, సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం.!

-లయన్స్ గవర్నర్ గోపాలకృష్ణ.-లయన్స్ గవర్నర్ పర్యటన సందర్భంగా మూడు లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు.
-దివ్యాంగులకు 10 ఎలక్ట్రిక్ మోటార్ ఉన్న కుట్టు మిషన్లు, 8 వినికిడి యంత్రాలు, 8 చక్రాల కుర్చీలు,8 జతల చంక కర్రలు పంపిణీ.
-15 మంది దీర్ఘకాలిక జబ్బుల దివ్యాంగులకు ఉచిత నెలవారి మందుల పంపిణీ.
-బాలికల హాస్టల్ కు క్రీడా పరికరాలు.-హెచ్ఐవి పరివర్తన లైఫ్ సెంటర్ కు ఆహార సరుకుల పంపిణీ.
-అంధుల హాస్టల్ కు 100 కేజీల బియ్యం.-సంఘమిత్ర బాలలకు 300 నోటు పుస్తకాలు. -వేసవి చలివేంద్రం ప్రారంభం.




దివ్యాంగులకు నెలవారి ఉచిత మందులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్ గోపాలకృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:**
ఆదివారం లయన్స్ జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ, లయన్స్ జిల్లా ఫస్ట్ లయన్ లేడీ శ్రీమతి ఆరుణ దంపతుల నంద్యాల పర్యటన సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ ల నిర్వహణలో,ఐ.ఎమ్. ఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,లయన్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్య, రీజియన్ చైర్మన్ సుధాకర రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్ ల పర్యవేక్షణలో, నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో పట్టణంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు.బాలాజీ కళ్యాణమండపం లో నిర్వహించిన భారీ సేవా కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు లగి శెట్టి విజయ్ కుమార్ శెట్టి,రావుస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు, రీజియన్ చైర్మన్ సుధాకర రెడ్డి, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, గోళ్ళ సుదర్శనం శెట్టి, రైల్వే రవి ప్రకాష్ , రైల్వే రామన్న, శ్రీరామ డిజిటల్ అధినేత చందా చంద్రమోహన్, రైల్వే వెంకటేశ్వర్ల సౌజన్యంతో 10 మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్లను, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి, భవనాసి జువెలర్స్ నిర్వాహకులు భవనాసి నాగ మహేష్, మహేశ్వర ఆయిల్స్ అధినేత కుంచా మహేశ్వరరెడ్డి, ప్రసాద్ ఫిల్లింగ్ స్టేషన్ అధినేత కూర మురళీకృష్ణ ప్రసాద్, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ బలుసా రాజీవ్, ఇమ్మడి వెంకట రామకృష్ణుడు, బాలాజీ విద్యా మందిర్ అధినేత ఆర్ల వెంకటస్వామి,రఘు రాముడు ల ఆర్థిక సహకారంతో 8 చక్రాల కుర్చీలు, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆంజనేయులు గుప్తా, జోన్ చైర్మన్ నిజాముద్దీన్,కూర మురళీకృష్ణ ప్రసాద్, రావుస్ కళాశాల కరస్పాండెంట్ మౌని, కశెట్టి చంద్రశేఖర్, దూదేకుల దస్తగిరి, బాల అకాడమీ అధినేత రవీంద్రనాథ్, నాగ వీరాంజనేయులు, రాహుల్ గ్రాఫిక్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి,విరాళంతో 9 మంది బధిరులకు వినికిడి యంత్రాలు, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ రొడ్డా సుంకయ్య, తోట శ్రీనివాసులు, హరి ప్రసాద్ ల సహకారంతో 7 జతల చంక కర్రలు దివ్యాంగులకు అందజేశారు.అవ్వారు జువెలర్స్ తరఫున 5 వందల చేతి సంచులు,జీవనజ్యోతి అంధుల హాస్టల్ కు పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు సహకారంతో 100 కేజీల బియ్యం, హెచ్ఐవి లైఫ్ పరివర్తన సెంటర్ కు రైల్వే సుధాకర్ సహకారంతో ఆహార సరుకులు,సంఘమిత్ర బాలుర ఆవాస కేంద్రానికి బేకర్స్ పార్క్ అధినేత సవ్వా మనోహర్ రెడ్డి సహకారంతో మూడు వందల నోటు పుస్తకాలు, ఎయిమ్ ఫర్ సేవ బాలికల హాస్టల్ కు ప్రెస్టీజ్ షోరూం అధినేత శివకుమార్ రెడ్డి సౌజన్యంతో క్రీడా పరికరాలు గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు.
నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ సహకారంతో దివ్యాంగుల హెల్త్ కార్డులు, ఆంధ్ర మెడికల్స్ బైసాని రమేష్ సౌజన్యంతో 15 మంది దివ్యాంగులకు నెలవారి మందులు అందజేశారు. గోళ్ళ సుదర్శనం శెట్టి సహకారంతో







దివ్యాంగ మహిళకు ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ అందజేశారు.
దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద సోమేసుల నాగరాజు సౌజన్యంతో చలివేంద్రం ప్రారంభించారు.
నంద్యాల శివార్లలో పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ స్వాగత బోర్డ్ ను లయన్స్ గవర్నర్ గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత ఐదు దశాబ్దాల పైగా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న దని ప్రశంసించారు. భవిష్యత్తులో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామని అధ్యక్షులు సోమేశుల నాగరాజు ప్రకటించారు. ఈ కార్యక్రమాలలో లయన్స్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, భవిరిశెట్టి శ్రీకాంత్,రవి ప్రకాష్, భవనాసి నాగ మహేష్, కశెట్టి చంద్రశేఖర్, ఎంపీ వి రమణయ్య,వివిధ సేవా కార్యక్రమాలకి సహకరించిన దాతలు, నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు వారి కుటుంబాలతో పాల్గొన్నారు.